తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

10 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 282

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## పార్లమెంట్ ఎన్నికల్లో ఓడితే అమెరికాకే

-బీఆర్ఎస్‌పై బండి సంజయ్ సెటైర్లు



తరంగాలు-కరీంనగర్ :

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలవకపోతే కేసీఆర్ కుటుంబం అమెరికాకు పారిపోతుందని కరీంనగర్ బీజేపీ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ లో ప్రధాని అభ్యర్థి ఎవరో ప్రకటించే దమ్ము ఆ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. ప్రధాని అభ్యర్థి లేని ఆ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. గంగాధరలో జరుగతున్న ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ మాట్లాడారు. జీతాలివ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవ్.. ఆలాంటిది 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎన్నికల్లో అందరికీ పథకాలంటూ చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు కొందరికే పరిమితం చేస్తుందని మండిపడ్డారు. సాగునీటిని విడుదల చేయకపోవడంవల్ల రాష్ట్రంలో -మిగతా 2 లో

# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ



- మెట్రో విస్తరణపై కేంద్రానికి ఫిర్యాదులు తగవు
- బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభంలో సిఎం రేవంత్

తరంగాలు -హైదరాబాద్

హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడు తున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 ÷÷-లఓల్గ÷వర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో దిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తా మని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోను. హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ ఎల్బీ నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర ఆర్ఆర్ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తాం' అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ -మిగతా 2 లో



## మరో వారంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్..?

-లోక్‌సభ ఎన్నికలకు అంతా సిద్ధమవుతోన్న ఈసి

న్యూఢిల్లీ): లోక్‌సభ ఎన్నికలకు అంతా సిద్ధమవుతోంది. మరో వారంలో ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. సోమవారం నుంచి బుధవారం వరకు జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. దీని తర్వాత గురువారం లేదా శుక్రవారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ నెలలోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈసీ అధికారులు పర్యటిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు -మిగతా 3 లో

# 70 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా



- అభివృద్ధి కోసమే నా నిరంతర తపన
- ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం
- సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

తరంగాలు-ఈటానగర్:

ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా శనివారం అరుణాచల్ ప్రదేశ్ కు చేరుకున్న ప్రధాని.. ఈటానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నార్త్ ఈస్ట్ లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. మోడీ గ్యారంటీ అంటే ఏంటో అరుణాచల్ వస్తే తెలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు ఈశాన్య ప్రాంతంలో దాదాపు 10వేల కిలోమీటర్ల జాతీయ రహదారిని నిర్మించారని.. కాని, మేము10 ఏళ్లలోనే ఈశాన్య ప్రాంతంలో 6వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారిని నిర్మించామని చెప్పారు. కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో చేయలేని పనులను -మిగతా 2 లో

# వ్యవసాయ భూములకే రైతుబంధు అమలు

- -కొండలు,గుట్టలకు ఇచ్చేది లేదన్న భట్టి
- -12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం



తరంగాలు-హైదరాబాద్

ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతుబంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. పడావు బూములకు, కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. గతంలో రైతుబంధును భారాస ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని, తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండలు, గుట్టలు, రోడ్లకు -మిగతా 2 లో




## 11న తెలంగాణ కేబినేట్ భేటీ

-పలు కీలక అంశాలపై చర్చ

-టాటాతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం

హైదరాబాద్,): ఈ నెల11న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీకి మంత్రులు, ఉన్నాతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మార్చి 11నే సీఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. తొలుత ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులను -మిగతా 2 లో

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయం
- జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు
- కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం
- 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మహాలక్ష్మి పథకంలో 3 నెల్లో 25కోట్ల మహిళల జర్నీ
- రవాణాశాఖ మంత్రి పొనం ప్రభాకర్




2 లో

# కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో ఏరోజు కరెంట్ పోలేదు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు మొదలు అయ్యాయి
- పదేళ్లలో ఎలాంటి బాధ లేకుండా చూసుకున్నాం
- వంద రోజుల్లో 13 హామీలు అన్నారు
- ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు

తరంగాలు-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి మున్నూరు కాపు సంఘం నేతలు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. మీ వినతిని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారి దృష్టికి తీసుకు వెళతాం. మీ ఆలోచనలను వివరిస్తామన్నారు. కేసీఆర్ గారు ఎక్కువ మందికి అవకాశం ఇచ్చే వ్యక్తి అని, మున్నూరు కాపు నేతలకు గతంలోనూ ఎంతో మందికి అవకాశం కల్పించారన్నారు. కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో ఏ రోజు -మిగతా 2 లో



తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# 70 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా

(మొదటి తరువాయి)

తాను 10 ఏళ్లలో చేశామన్నారు. సరిహద్దు గ్రామాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నార్త్ ఈస్ట్ లో రూ.55వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ 400 స్థానాల్లో గెలుస్తుందని.. మూడోసారి కూడా తమదే అధికారమని ప్రధాని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని 35 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లు లభించాయని చెప్పారు. దీంతోపాటు అరుణాచల్, త్రిపురలో వేలాది కుటుంబాలు నీటి కనెక్షన్లు పొందాయని అన్నారు. దీంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీకి సంబంధించిన అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు జరిగాయని వెల్లడించారు. ప్రారంభించిన వాటిలో సెలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (13000 అడుగులు) ప్రాంతంలో నిర్మించిన పొడవైన సొరంగం ఉంది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్, తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. చేరుకోవడానికి ఇదే ఏకైక మార్గం కావడం విశేషం. అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ప్రధాని మోదీకి బహుమతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇండియా-చైనా సరిహద్దులోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్ ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్- వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఇది గుర్తింపు పొందింది. సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 13వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా-చారిదౌర్-తవాంగ్ రహదారిలో అనుసంధానం కోల్పోకుండా ఉండే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. సరిహద్దు రహదారుల సంస్థ ఈ రెండు వరుసల టన్నెల్‌ను నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్-1 సింగిల్ ట్యూబ్‌తో 1,003 మీటర్ల పొడవుండగా.. టన్నెల్-2 రెండు సొరంగమార్గాలతో 1,595 మీటర్ల పొడవు కలిగి ఉంది. రెండింటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు. టన్నెల్-2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమ్జర్గ÷న్సీ సర్వీసులకు కేటాయించారు. పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదు. భారత్-చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా ఆయుధాలు, బలగాలను వేగంగా తరలించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. సరిహద్దు ప్రాంత ప్రజలకు సామాజిక-ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనుంది. దీంతో తవాంగ్-దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ టన్నెల్ మెరుగైన భద్రతా సామర్థ్యాన్ని కలిగి ఉంది. వెంటిలేషన్ వ్యవస్థలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు వంటి అధునాతన సదుపాయాలను సొరంగాల్లో ఏర్పాటు చేశారు. 2019 ఫిబ్రవరి 9న ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.825 కోట్లు వెచ్చించింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ చైనా సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సొరంగమార్గంతో అత్యవసర పరిస్థితుల్లో భారత దళాలు త్వరితంగా సరిహద్దులకు చేరుకునే అవకాశం కలిగింది. చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో డ్రాగన్ బలగాలు సులభంగా భారత దళాల కదలికలను కనిపెట్టగలవు. అయితే సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.





# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు.వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులుప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములకే రైతుబంధు అమలు




(మొదటి తరువాయి)

రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను మహాలక్ష్మిగానే భావించి గౌరవిస్తున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభించనున్నాం. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి వారికి అవకాశం కల్పిస్తాం. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి వారంలో జీతాలు ఇవ్వలేదు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ మార్చి 1న జీతాలు ఇచ్చాం' అని తెలిపారు. గత బీఆర్‌ఎస్ హయాంలో యాసంగి రైతుబంధు 4 నెలలలోపు కంటే తక్కువ సమయంలో ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. గతంలో రైతుబంధును బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా రైతులకు రైతుబంధు అందకుంటే ఈ నెలఖారులోపు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. ఈనెల 12న మహిళలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్న మంత్రి.. తాము మార్చి 1 వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఈ నెల 11 న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇళ్లను శాంక్షన్ చేస్తామని స్పష్టం చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఓడితే అమెరికాకే

(మొదటి తరువాయి)

పంటలు ఎండిపోతున్నాయని.. తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోదీకి ఓటేయకపోతే రైతులపై రూ.15 వేల భారం పడుతుందని చెప్పారు. కాంగ్రెస్ కి ఓటేస్తే గెలిచిన ఎంపీలు పాకిస్థాన్ ,బంగ్లాదేశ్ నుంచి నిధులు తీసుకొస్తారా అని సంజయ్ ప్రశ్నించారు



# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

తరంగాలు-హైదరాబాద్,: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నా మని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఒరిఎంటేషన్ వైపుగా వెళ్తున్నామన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళు _న్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుంద న్నారు. ఇకపోతే ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయ న్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు

# కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో ఏరోజు కరెంట్ పోలేదు

(మొదటి తరువాయి)

కూడా కరెంట్ పోలేదని, నిన్న ఒక ఊరుకు పోతే కరెంట్ కోతలు మొదలు అయ్యాయని రైతులు అవేదన చెందారన్నారు. పదేళ్లలో ఎలాంటి బాధ లేకుండా చూసుకున్నామని, వంద రోజుల్లో 13 హామీలు అన్నారు. 9 తారీఖు రుణమాఫీ అన్నారని, ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదని హరీష్ రావు విమర్శించారు. అంతేకాకుండా..'బోనస్ విషయంలో దగా.. రుణమాఫీ విషయంలో దగా.. ఉచిత కరెంట్ విషయంలో దగా.. రైతు బంధు విషయంలో దగా.. కాంగ్రెస్ పాలన అంటేనే దగా అన్నట్లు ఉంది. చెప్పుకుంటూ పోతే మొత్తం 420 దగాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని ఈ మాత్రం కరెంట్ ఇస్తున్నాయి. ఎన్నికలు అయిపోతే కరెంట్ కోతలు పూర్తి స్థాయిలో ఉంటాయి. మోడీని బడే భాయ్ అని, ఎల్లప్పుడూ ఆయన ఆశీర్వాదం ఉండాలని రేవంత్ అన్నాడు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదు అని రేవంత్ చెప్పకనే చెప్పారు. దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలో ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ వచ్చేది లేదు, ఇక్కడ కాంగ్రెస్ ఓడిపోతే దిగేదేమి లేదు. కాబట్టి తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడే బి ఆర్ ఎస్ ను గెలిపించాలి. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే బి ఆర్ ఎస్ పోరాటం తోనే సాధ్యం అవుతుంది. రుణమాఫీ, రైతు బంధు, కరెంట్, బోనస్ ఇవ్వనందుకు రైతులు ఏకమై వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సురుకు పెట్టాలి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటేలు అన్నారు. అసెంబ్లీలో చట్టం చేస్తాం అన్నారు.చేయలేదు. మన వేలితో మన కన్ను పొడుచుకోవద్దు. తప్పిపోయి కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలి. రెండు సార్లు గేలిపిస్తే పార్టీకి మోసం చేసింది బీబీ పాటిల్. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. దేశంలో కాంగ్రెస్ కు ప్రధాన ప్రతి పక్ష హోదా కూడా వచ్చే అవకాశం లేదు.' అని హరీష్ రావు అన్నారు.

# 11న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

సీఎం ఇప్పటికే ఆదేశించారు. సొంత జాగా ఉన్నవారికి అదే స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఎన్నికల టైమ్ లోనే కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌ను లాంఛనంగా భద్రాచలంలో ఈ నెల 11న ప్రారంభించనున్న నేపథ్యంలో హడ్కో నుంచి రూ. 3,000 మేర రుణాలు సమకూర్చుకోడానికి హౌజింగ్ బోర్డుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మిలోని నెలకు రూ. 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపైనే కేబినెట్ చర్చించి ఆమోదం పొందనున్నది. వీటికి తోడు విధానపరమైన మరికొన్ని అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. త్వరలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానుండడంతో ఈ లోపే ఆరు గ్యారంటీల్లో పెండింగ్‌లో ఉన్నవాటికి మంత్రివర్గం ఆమోదం పొందడంతో పాటు ఆన్-గోయింగ్ స్కీములుగా ఉంచేందుకు ప్రారంభోత్సవాలు చేయాలని అనుకుంటున్నారు. ఇదిలావుంటే సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనుంది టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ . ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతున్న టాటా టెక్నాలజీస్ .. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులను నిర్వహిస్తుంది. ఈ 2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ అప్ గ్రేడ్ చేయనుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును టాటా టెక్నాలజీస్ చేపడుతోంది. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సుల నిర్వహణ చేయనుంది. ఈ 2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ని కలిసిన ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులు



తరంగాలు/తొర్రూరు:
పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిని ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న కాంట్రాక్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల వేతనాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని వారి స్వగృహం లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మూడు నెలల వేతనాలు (డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి) , 7 నెలల పి.ఆర్.సీ ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు , మహబూబాబాద్ ఎన్. హెచ్. ఎం. జిల్లా నాయకులు సొన శౌషిల్య, కిషోర్ , రాజ్ కుమార్,నితిన్ పవన్, వి .రాజ్ కుమార్,వీనిత్ , సాయి శ్రీ , వెన్నెల ,మమత, రేవతి పాల్గొన్నారు.

## నిమ్మాని శేఖర్ రావు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



తరంగాలు/ఖిలా వరంగల్:
వర్ధన్నపేట కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నిమ్మాని శేఖర్ రావు ను నియమించిన సందర్భంగా ఖిలా వరంగల్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జన్ను గణేష్ ఆధ్వర్యంలో నిమ్మాని శేఖర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శేఖర్ రావు కు బొకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మామునూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కలకోట్ల భాస్కర్ , గ్రామ మాజీ ఉప సర్పంచ్ సింగారపు అరుణ , జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కలకోట్ల రవీందర్ , సీనియర్ నాయకులు కలకోట్ల కుమారస్వామి (ఆర్ట్), సీనియర్ రిపోర్టర్ జోగుల కుమారస్వామి , భాషపాక జాన్సన్ , 43వ డివిజన్ యూత్ అధ్యక్షులు కలకోట్ల భాస్కర్, మామునూరు గ్రామ యూత్ అధ్యక్షులు పగిడిపాటి వంశీ , కె ఆర్ యువసేన అధ్యక్షులు మన్నె హరీష్ , సింగారపు స్వాతి , కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరో వారంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్..?.

(మొదటి తరువాయి)




అసెంబ్లీ ఎన్నికల్ని కూడా ఒకేసారి నిర్వహించవచ్చో..? లేదో.. అనే విషయాన్ని అంచనా వేయాలని కేంద్రం ఈసీని కోరింది. బుధవారం పర్యటన ముగియగానే తర్వాతి రెండు రోజుల్లో ఎప్పుడైనా షెడ్యూల్ వెలువడొచ్చని తెలుస్తోంది. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల విషయంలో భద్రతా యంత్రాంగం అన్ని వివరాలను ఈసీకి అందించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్‌తో సహా మొత్తం ప్యానెల్ మొత్తం కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటిస్తోంది. జమ్మూ కాశ్మీర్లో చివరిసారిగా 2014లో ఎన్నికలు జరిగాయి. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసి, జమ్మూ కాశ్మీర్-లడఖ్‌లను కేంద్రపాలిత ప్రాంతాలుగా చేశారు. అయితే, ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, జమ్మూకాశ్మీర్‌లో సెప్టెంబర్ నెలలోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రాన్ని గతేడాది డిసెంబర్‌లో ఆదేశించింది. ఆర్టికల్ 370 రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మరోవైపు ఏప్రిల్ నెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అధికార బీజేపీ పార్టీ తన 195 మంది అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేసింది. మరోవైపు కాంగ్రెస్ కూడా అభ్యర్థుల ఎంపికలో తలమునకలై ఉంది. ఇక ఇండియా కూటమిలో సీట్ల షేరింగ్‌పై మిత్ర పక్షాలతో చర్చిస్తోంది.

## నాణ్యత ప్రమాణాల తో పనులు పూర్తి చెయ్యాలి


-ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం సమీక్ష




తరంగాలు/ఘన్పూర్: నాణ్యత ప్రమాణాల తో పనులు పూర్తి చెయ్యాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.శనివారం హన్మకొండ ఎమ్మెల్యే కడియం నివాసం లో నియోజక పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం లో క్రితం మంజూరు అయిన అభివృద్ధి పనుల పైన చర్చించారు.ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సంబంధిత ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధుల తో ఎమ్మెల్యే నివాసం లో పెండింగ్ అంశాలు, నడుస్తున్న పనులు, ఆయా పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలనే పలు అంశాలను ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఆయా పనులను పర్యవేక్షించాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు .నియోజకవర్గ మొత్తం లో 40 కోట్ల విలువైన 33 పనుల పలు రోడ్లు మంజూరు ఐనట్లు ఎమ్మెల్యే తెలిపారు. సంబంధిత శాఖలఅధికారులు ,ప్రజాప్రతినిధులు కలిసి ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.నియోజక అభివృద్ధి కి ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ సమావేశం లో ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

## మధిర శ్రీ చైతన్య స్కూల్లో ఏం జరుగుతుంది?

-ఈ మెడిసిన్స్ ఎందుకు వచ్చాయి?
-ఎవరికోసం వచ్చాయి?
-ఎక్కడ నుండి వచ్చాయి?
-మీడియా కంటపడడంతో కంగారుపడ్డ ప్రిన్సిపల్



తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో
ఖమ్మం జిల్లా మధిర శ్రీ చైతన్య స్కూల్లో ఎక్స్పైరీ మెడిసిన్ డబ్బాలు కలకలం రేపాయి.వాటిని ఎందుకు అక్కడ నుండి తరలించారు. మీడియా అనుమానాలకు ఇప్పటివరకు సమాధానాలు ఇవ్వని శ్రీ చైతన్య స్కూల్ పై పలు అనుమానాలు విద్యార్థుల తల్లిదండ్రులలో రేకెత్తుతున్నాయి. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచటం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.గడువు అయిపోయిన మినరల్స్ ,విటమిన్స్ లేబుల్ ఉన్న డబ్బాలు దొరకడంతో మీడియా ద్వారా పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు. కొన్ని రోజుల క్రితం శ్రీ చైతన్య స్కూల్లో గడువైపోయిన (ఎక్స్పైరీ) కొన్ని రకాల మినరల్స్ విటమిన్స్ అనే లేబుల్ తో ఉన్న డబ్బాలు మీడియా కంటపడ్డాయి. శ్రీ చైతన్య ఉన్న విద్యార్థుల చేత ఎటువంటి అనుమతులు లేకుండా ఏమైనా మినరల్స్ విటమిన్స్ అంటూ ఇతర పదార్థాలను ఏమైనా వాడిస్తున్నారా?ప్రశ్నించిన మీడియాపై వక్రీకరించి మాట్లాడిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ఇప్పటివరకు ఆ బాటిల్ లో ఏమున్నాయో తేల్చలేదు. ఒకవేళ మధిర శ్రీ చైతన్య స్కూల్ కి సంబంధించిన ప్రిన్సిపల్ యజమాన్యానికి తెలియకుండా యాజమాన్యాన్ని స్కూల్లో వ్యాపారం ఏమన్నా చేస్తున్నారా?అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఎక్స్పైర్ అయిన డబ్బాలను ఎందుకు నిలువ ఉంచారు? ఇది పిల్లలకు వాడుతున్నారా? అనే పలు సందేహాలు ఉన్నట్టు కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడారు. శ్రీ చైతన్య స్కూల్లో ఇటువంటి మెడిసిన్, అది గడువు అయిపోయి ఉండడం వెనకాల రహస్యం ఏమిటి? ఈ విషయంపై శ్రీ చైతన్య యాజమాన్యానికి తెలుసా?ట క్రీడల్లో కొందరు ఉత్తేరకాలు వాడతారు అనే అపోహ ఉన్నట్లు శ్రీ చైతన్య స్కూల్లోని విద్యార్థులపై ఏమైనా ప్రయోగాలు జరుగుతున్నాయా అనే అనుమానం విద్యార్థుల తల్లిదండ్రులు!ఒకవేళ యాజమాన్యంకు తెలియకుండా ప్రిన్సిపల్ ఇటువంటి పదార్థాలను విద్యార్థులచే వాడిస్తుంటే ప్రిన్సిపల్ పై యాజమాన్యం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?శ్రీ చైతన్య స్కూల్ విషయంలో విద్యాశాఖ, సంబంధిత ఇతర శాఖలు నిమ్మకనీరేత్తినట్లు వ్యవహరించడానికి గల కారణం ఏమిటి? శ్రీ చైతన్య స్కూల్లో గత కొంతకాలంగా ఇప్పటివరకు జరిగిన అనేక ఘటనలు సంఘటనల పూర్తి ఆధారాలతో (త్వరలో ప్రత్యేక కథనం)



## గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవము

-మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తొర్రూరు విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ల ఆధ్వర్యంలో శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవము జరిపించడం జరిగింది


తరంగాలు న్యూస్ మహబూబాబాద్.
మహబుబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని వాటిమీద శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సాక్షాత్ మహాలక్ష్మిమహా విష్ణు స్వరూపులైనటువంటి మాత గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవము అంగరంగ మహా వైభవోపేతంగా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ఆలయ శాశ్వత నిధి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారి సుప్రభాత సేవతో వేద ప్రవచనాలతో ప్రారంభమై ఆలయమూర్తులకు అభిషేకం రుద్రాభిషేకం బిల్వార్చన సహస్రనామార్చన సరస్వతీ పూజ మహా నివేదన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వితరణల తో మొదలగు కార్యక్రమాలు సాయంకాలం వరకు నిర్వహించినారు అనంతరం లోక కళ్యాణార్థం లోక సంరక్షణ అర్థం జగత్ సంరక్షణ అర్థం స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో గణాధిపతి పూజ పుణ్యాహవాచనం దీక్షా స్వీకరణ అంకురారోపణ బ్రహ్మ కలుశస్థాపన మంటపారాధన మొదలగు పూజా కార్యక్రమాలతో ధనిష్ట నక్షత్ర యుక్త తులాలగ్నంలో స్వామివారి కల్యాణ మహోత్సవమును నిర్వహించినారు ఈ కార్యక్రమంలో స్థానిక పురోహితులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఇటికేల విశ్వ ప్రకాశా చార్యులు వారి శిష్య బృందం ఆలయ అర్చకులు రామగిరి విక్రమ్ శర్మ రాగి భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో జరిపించినారు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి పట్టు వస్త్రాలు గణపతి సరస్వతి సిద్దయ్య గార్లకి పట్టు వస్త్రాలు తంగళ్ళపల్లి పూర్ణ చారి కళ్యాణి దంపతులు సమర్పించినారు. ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలు కల్లూరి నాగేంద్ర చారి కళావతి దంపతులు సమర్పించినారు. కళ్యాణ మహోత్సవానికి మంగళసూత్రాలు ఇటికేల శ్యాంసుందర్ మమత మరియు మారోజు బిక్షపతి కనక లక్ష్మి దంపతులు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరు నాగేంద్రాచారి ప్రధాన కార్యదర్శి తంగేళ్లపెల్లి పూర్ణాచారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖరాచారి బోగోజు సదానందాచారి పబ్బోజు వెంకటాచారి అబ్బనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాసాచారి గజ్జెల వెంకటేశ్వర్లు నిర్మాణ కమిటీ కార్యదర్శి అల్లోజు ఉప్పలాచారి పట్టణ అధ్యక్షుడు కల్లూరి కుశాల్ చిట్టిమల్ల కిష్టయ్య గారు రాగి వీరభద్రా చారి సల్వోజు దేవేంద్రా చారి రుద్రోజు రవికాంత్ రాగి సోమేశ్వరా చారి బోల్లోజు నాగేంద్రా చారి దేవరకొండ విజయభాస్కర్ కల్లూరి ఈశ్వరాచారి మడుపు సంతోష్ అక్కర సుధాకరాచారి మరియు విరాలాల దాతలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## ప్రజాదీవెన భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక/తరంగాలు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాదీవెన భారీ బహిరంగ సభ ఈనెల 11వ తేదీన మణుగూరులో నిర్వహిస్తున్నామని ఈ సభను విజయవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మణుగూరు మండలం గుట్టమల్లారం హనుమాన్ పంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించినారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన పినపాక నియోజకవర్గం మణుగూరు మండలనికి ప్రజా దీవెన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ,రెవిన్యూ శాఖ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు విచేస్తున్న సందర్బంగా నిర్వహిస్తున్న ప్రజాదీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొని ప్రజాదీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రాహ్మయ్య , ఏడు మండలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే నారీ శక్తి ఫిట్నెస్ రన్

## - పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు







పినపాక/తరంగాలు

మహిళల్లో క్రీడా సంస్కృతి, క్రీడాస్ఫూర్తి, ఫిట్నెస్ పోటీ స్ఫూర్తిని పెంపొందించేందుకు నారీ శక్తి ఫిట్నెస్ రన్ను శనివారం పినపాక మండల కేంద్రం లో నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో గెలుపొందిన వాళ్లకి ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో పాల్గొన్న వాళ్ళకి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం, షిల్లాంగ్, నాంగ్స్టోయిన్, నాంగ్పోహ్ , జోవాయి యువజన వ్యవహారాలు అండ్ క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నారీ శక్తి ఫిట్నెస్ రన్ను పినపాక మండల కేంద్రం లో నిర్వహించామన్నారు. దేశంలో మహిళా శక్తి యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని అప్పుడు మాత్రమే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జ్యోతి, ఐకెపి ధనలక్ష్మి, ఐకెపి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# శక్తి సూపర్ షి పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే నాయిని




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో ప్రారంభమైన యువజన కాంగ్రెస్ మహిళా విభాగం శక్తి సూపర్ షి పోస్టర్ ను శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,శక్తి సూపర్ షి జిల్లా కో ఆర్డినేటర్ గోవింద్ శ్వేత లింగం తో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు...ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముందుగా మహిళా మణులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..మహిళలు ఆర్థిక స్వలంబము అవలంభించి ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు తన కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు సమాజంలో ఇప్పటికీ మహిళలకు కొన్నిచోట్ల గౌరవం దక్కలేదని అందుకే మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఉంటుందని అన్నారు మహిళ లకు ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ తరుపున మహిళా శక్తి సూపర్ షి వారు అండగా ఉంటారని తెలిపారు, అనంతరం హనుమకొండ జిల్లా పొట్టి సూపర్ షీ కోఆర్డినేటర్ గా ఎన్నికైన గోవిందు శ్వేతను ఎమ్మెల్యే అభినందించారు....ఈ కార్యక్రమం లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్,తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగాకలిసిన నేతలు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

కాజీపేట రైల్వే ట్రేడ్ యూనియన్ నేతలు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ జి.ప్రభురాజ్, అడిషనల్ డివిజనల్ సెక్రటరీ కే.మురళీకృష్ణ స్థానిక సంఘ్ నేతలు శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ని హన్మకొండలోని ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, పూల బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు.కాజీపేటలో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే (సెలబ్రేషన్స్) ఉత్సవాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రైల్వే సమస్యలపై, అభివృద్ధిపై, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో చర్చించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్,సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయి సంఘ్ సి.డబ్ల్యూ.సి. సభ్యులు వెంకటనారాయణ, నాగరత్నం, సెక్రటరీలు ముస్తాక్ హుస్సేన్, జగదీశ్వర్ రావు, అభిలాష్, టి.బల్వీందర్ సింగ్, చైర్మన్లు నర్సింగ్ రావు, బి.మాధవరావు,కే.రవి, కోటేశ్వరరావు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు తొత్తులుగా మారుతున్న విద్యాశాఖ అధికారులు

**-ఖమ్మం జిల్లా డి.ఈ.ఓ పైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలకు తొత్తులుగా మారుతున్నారని,అందులో భాగంలోనే ప్రభుత్వ సెలవు దినాలు ,రెండవ శనివారం సెలవు దినాన్ని అమలు చేయకుండా యాజమాన్యాలకు మద్దతునిస్తున్నారని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు. రామారావు తీవ్రంగా మండిపడ్డారు . ఖమ్మంలో సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ , ఖమ్మం డి.ఈ.ఒ సోమశేఖర శర్మ జిల్లాకు విచ్చేసి, సుమారు ఒకటిన్నర సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు ప్రభుత్వ సెలవు దినాలు గాని ,రెండో శనివారం సెలవు గాని ,అమలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ గారికి టీపీటియఫ్ ఖమ్మం కమిటీ 12 లెటర్లు ఇచ్చినా కూడా నేటి వరకు వాటిపైన చర్యలు తీసుకోలేదని డి.ఈ.ఓ మీద మడ్డిపడ్డారు. ప్రైవేటు విద్యా వ్యవస్థ ను పెంచి పోషిచేది జిల్లా విద్యాశాఖ అధికారులేనని అన్నారు. ప్రైవేటు విద్యావ్యవస్థలో ఉన్న ఇటువంటి పరిణామాలను బట్టి జిల్లా విద్యాశాఖ అధికారులే ప్రైవేట్ స్కూల్స్ యజమానియాలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల అండ చూసుకొని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు పెట్రేగి పోతూ, ప్రభుత్వ సెలవు దినాల్లో ,రెండవ శనివారం ,ఆదివారం రోజుల్లో స్కూల్స్ నడుపుతున్నారని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యం వల్లే యాజమాన్యాలు మొండిగా వ్యవహరిస్తున్నారని, ఇది జీవో నెంబర్ 1 నిబంధనలకు విరుద్ధమని విద్యాశాఖ నిబంధనలకు పూర్తి వ్యతిరేకమని అన్నారు. రెండవ శనివారం రోజు ,ఆదివారం రోజు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో స్కూల్స్ నడిపే యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అట్టి స్కూల్స్ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థుల పైన ప్రైవేట్ టీచర్స్ పైన మానసిక ఒత్తిడి నీ తొలగించాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులైన డి ఈ ఓ పైన,మండల ఎం ఈ ఓ ల పైన చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ యాజమాన్యాల కు కొమ్ముకాసే విద్య శాఖ అధికారుల ను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి విషయం పైన త్వరలో ఇలా కలెక్టర్ ని కలిసి విషయాన్ని వివరిచటం తో పాటు, అవసరమైతే రాష్ట్ర హైకోర్ట్ ను కూడా ఆశ్రయిస్తామని అన్నారు.ఈ సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా,మండల నాయకులు,ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మార్నేని దంపతులు

**-కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ. వేం నరేందర్ రెడ్డి**
**-వర్ధన్నపేట నియోజకవర్గంలో గులాబీకి దెబ్బ**




వరంగల్ బ్యూరో (తరంగాలు ):-

తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. నేతలు ఒక్కొక్కరుగా బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్తూతు కాంగ్రెస్, బిజెపి పార్టీలలో చేరుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్రావు, ఆయన భార్య, ఐనవోలు ఎంపీపీ మధుమతి బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. తమ అనుచరులతో కలిసి హైదరాబాద్లోని గాంధీ భవన్లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో మార్నేని దంపతులతోపాటు పలువురు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరారు. వీరికి దీపాదాసమున్షీ మరియు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్లోకి సాదరంగా ఆహ్వానించారు.గులాబీని వీడి కాంగ్రెస్లోకి చేరిన మార్నేని రవీందర్రావు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుకు ప్రధాన అనుచరుడు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ చేరిక అంశం హాట్ టాపిక్ గా మారింది.. మరోవైపు వర్ధన్నపేట నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న మార్నేని రవీందర్ రావు బిఆర్ఎస్ ను వీడడం ఆ పార్టీకి పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు మార్నేని రవీందర్ రావు చేరికతో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరిగిందని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# గద్దర్ విగ్రహం ఏర్పాటు చెయ్యాలని ఎంమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి విజ్ఞప్తి

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

శనివారం రోజు గద్దర్ ఆలోచన ఐక్య వేదిక కమిటీ తాళ్ళపెల్లి విజయ్ ఆధ్వర్యంలో ఎంమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకముగా కలవడం జరిగింది ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం, గద్దర్ కళా క్షేత్రం,పాఠ్య పుస్తకాలలో గద్దర్ జీవిత చరిత్ర ఏర్పాటు చెయ్యాలని కోరడం జరిగింది ఎంమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి మంత్రులు,కలెక్టర్,కమిషనర్ ల దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు.అనంతరం గద్దర్ ఆలోచన ఐక్య వేదిక కోకన్వీనర్ సుద్దాల నాగరాజు మాట్లాడుతూ...గద్దర్ బ్రతికినంత కాలం ప్రజలకు సేవ చేస్తూ బ్రతికిన్నారు అని అన్నారు తెలంగాణ ఉద్యమ గొంతుక.. గద్దర్ అని అన్నారు ఆనాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆట పాటలతో ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు ప్రభుత్వం తక్షణమే చొరువ తీసుకొని హన్మకొండ హయగ్రీవచారి గ్రౌండ్ లో ప్రభుత్వ భూమిలో అవసరమైన స్థలాన్ని కేటాయించి గద్దర్ కళా క్షేత్రాన్ని ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గద్దర్ ఐక్యవేదిక కమిటీ సభ్యులు అజ్మీరా వెంకట్,సోషల్ మీడియా కన్వీనర్ గజ చందు,రామసుందర్ నగర్ భక్కి శివ,దాసరి రమేష్,మోలుగురి యాకయ్య,రానా సాగర్,ఐతే అనీల్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండ జిల్లా కాజీపేట ఫాతిమా బృహద్దేవాలయం




తరంగాలు/హన్మకొండ ప్రతినిధి ఫాతిమా నగర్ లో ని ఫాతిమా మాత మహోత్సవ వేడుకలు ఈ నెల 11,12, 13వ తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు మహా పూజ్య డాక్టర్ ఉడుముల బాల తెలిపారు. శనివారం కాజీపేట లోని మీడియా పాయింట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా పూజ్య డాక్టర్ ఉడుముల బాల, ఓరుగల్లు పీట కాపరి పూజ్య మర్రెడ్డి మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఫాతిమా మాత మహోత్సవం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఫాతిమా కేథడ్రల్ విచారణ గురువు పూజ్య అను కిరణ్, బిషప్ కార్యదర్శి, మీడియా ఇన్చార్జి దయాసాగర్, ఫాతిమా కేథడ్రల్ ప్రెసిడెంట్ జెరోం, ఫాదర్స్ బాల్త, సురేందర్, కరుణాకర్, రాజ మోహన్ రావు, మదియాస్ రెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించండి కేంద్ర మంత్రికిషన్ రెడ్డికి అభ్యర్థన

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని వరంగల్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విన్నవించుకున్న అడ్వకేట్ కొత్త రవి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి కి వరంగల్ పార్లమెంటు అభ్యర్థిత్వంపై బిజెపి సీనియర్ నాయకుల కొత్త రవి అప్లై చేసుకున్నారు నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించి వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించవలసిందిగా కిషన్ రెడ్డి ని జరిగింది. సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినారని కొత్త రవి తెలియజేశారు



తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ప్రకృతిలో స్త్రీ పురుషుడు సమానులే


**-ఆడ మగ వివక్షతను ఎండగట్టాలి**
**-ఆడవారు అబలలు కాదు సభలలు అని నిరూపించాలి**
**-మహిళలు అన్ని రంగాలలో రాణించాలి .**
**-16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి వీరేంద్ర సరిత**



తరంగాలు -సూర్యాపేట: ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు తప్పకుండా చదివించాలని విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలు ధిరోహించవచ్చని, మహిళల కోసం ఓటు హక్కు, ఆస్తి హక్కు, సమాన పనికి సమానం వేతనపు హక్కు, ఎనిమిది గంటల పని దినాల హక్కు, ఉచిత నిర్బంధ విద్యాహక్కు, బాల కార్మికుల నిర్మూలన హక్కు, ప్రసూతి సెలవుల హక్కలను కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన ఆశయాలను కొనసాగించాలని, ఈ ప్రకృతిలో స్త్రీ పురుషులు సమానులే అని, ఆడ మగ అనే వివక్షతను ఎండగట్టాలని, ఆడవారు అబలలు కాదు సబలలు అని నిరూపించాలని 16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి వీరేంద్ర సరిత అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీరామ్ నగర్ కాలనీ దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయురాలు నిర్మల అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళలు ఇంటి పనికి, వంట పనికి పరిమితం కాకుండా శాస్త్ర సాంకేతిక విద్య వైద్య వ్యాపార వాణిజ్య సామాజిక సాహిత్య ఆర్థిక రంగాలలో అగ్రభాగాన ఉండాలని నిలవాలని ఆకాంక్షించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి విద్య ను నేర్చుకొని తాము అనుకున్న లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఎంతోమంది స్త్రీలు గృహంలో కానీ, ఉద్యోగం చేసే చోట మహిళలు హింసకు, అవమానాలకు, గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా అవమానాలు, అవహేళనలను ధైర్యంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఉద్యోగాలు చేసి ఆర్థికంగా స్థిరపడినప్పుడే గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. స్త్రీ లేనిదే ఈ సృష్టి లేదని, మానవజాతి మనుగడనే లేదని వివరించారు. దుర్గామాత కమిటీ అధ్యక్షులు సీనియర్ ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో మాతృమూర్తులకు ఎంతో గౌరవం ఉండేదని సంస్కృతి సాంప్రదాయం భారతీయులకు గుండెకాయ లాంటిదని ఆ సంస్కృతిని సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని కోరారు. సలిగాంటి వీరేంద్ర సీనియర్ ఉపాధ్యాయులు నాగవెల్లి దశరథ పాడిన పాట సీనియర్ జర్నలిస్ట్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ ఆలపించిన కవిత పలువురిని ఆకట్టుకున్నాయి. ఇంకా ఈ కార్యక్రమంలో కీసర అనురాధ, గుండపనేని శిరీష దుర్గామాత కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహిళలను శాలువాలు మెమెంటోల తో ఘనంగా సన్మానించారు తదుపరి మిఠాయిలు పంచారు

# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన

**-మహబూబాబాద్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్**



తరంగాలు / డోర్నకల్

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా మొదటిసారి కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.


# రాష్ట్ర చరిత్రలో అత్యధిక విద్యుత్ సరఫరా

**-గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ విద్యుత్ సరఫరా**
**-గత పాలకులు వాస్తవాలు పక్కనపెట్టి భ్రమలు కల్పించారు**



తరంగాలు-హైదరాబాద్: రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఇవ్వనటువంటి విద్యుత్ నీ రాష్ట్ర ప్రజలకు అందించామని, రాష్ట్రంలో నిన్న విద్యుత్ 15623 మెగావాట్ల వినియోగం అయ్యిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో 15497 మెగావాట్ల విద్యుత్ (30.03.2023న) నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ సరఫరా చేశామని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ విద్యుత్ సరఫరా చేశామని ఆయన వెల్లడించారు. గత పాలకులు వాస్తవాలు పక్కన పెట్టి భ్రమలు కల్పించారని, 2022 డిసెంబర్ లో 200 మిలియన్ యూనిట్లు వాడితే 2023 డిసెంబర్ 207.07 మిలియన్ యూనిట్లు సరఫరా చేసామని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం సరఫరా కంటే ఈ ప్రభుత్వం డిసెంబర్ నుంచి ఎక్కువ విద్యుత్ సరఫరా చేసామని, ఇంకా ఎక్కువ డిమాండ్ వచ్చినా తట్టుకుని సరఫరా చేస్తామన్నారు భట్టి విక్రమార్క. మార్చి, ఏప్రిల్ లో ఎక్కువ వాడకం ఉండబోతోందని%గా% 16వేల మెగావాట్ల ఉత్పత్తి, విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరైనా అపోహలు కల్పిస్తే నమ్మొద్దని ఆయన వెల్లడించారు. గత పాలకులు కల్పించిన ఇబ్బందుల నుంచి కూడా బయటపడేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కోల్ మినిస్టర్ ను కలిసి తడిచెర్ల బొగ్గ బ్లాక్ గురించి చర్చించామన్నారు. ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని, త్వరలో విద్యుత్ పాలసీని ప్రవేశ పెడతామన్నారు. ఫ్లోటింగ్ సోలార్ కోసం సర్వే చేసాం. త్వరలో రిపోర్టు రాబోతుందని, సోలార్ విద్యుత్ ను ఎలా వాడుకోవచ్చనే అంశాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సర్ ప్లస్ విద్యుత్ ఉండే రాష్ట్రంగా తెలంగాణను మారుస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ కు ఇబ్బంది లేకుండా ఓ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తున్నామని, గృహాలక్ష్మీ పై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. ఉచిత కరెంటు కావాల్సిన వారు ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవాలని కోరాము. మీరు ఇచ్చిన రేషన్ కార్డు వివరాలు, సర్వీసు కనెక్షన్ వివరాల ఆధారంగా జీరో బిల్లులు ఇస్తున్నాము. మీరు ఇచ్చిన దరఖాస్తులో ఏదైనా తప్పులు ఉంటే సమీపంలోని ఎంపిడివో ఆఫీసులో సరి చేసుకోవచ్చు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వారిని బిల్ ఎవరు అడగరు. ఇబ్బందులు ఉండవు. ఇప్పటి వరకు 40 లక్షల 33 వేల702 మందికి గృహాజ్యోతి జీరో బిల్లును అందజేశాము. మహిళలకు ఇందిరా క్రాంతిపథంను వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమం ఈనెల 12న హైదరాబాద్ నుంచి ప్రారంభిస్తున్నాం. గత ప్రభుత్వం డిస్కమ్స్ ను ఆగం చేసింది. కాళేశ్వరం, కొన్ని విద్యుత్ ప్రాజెక్టులను నిరర్థక ఆస్తులుగా వదిలి వేయలేము. వ్యవసాయం చేసే రైతులకే రైతుబంధు. భవిష్యత్ లో 5 ఎకరాల వరకు మాత్రమే రైతుబంధు ఇస్తాం. 3 నుంచి 4 ఎకరాలు వున్న వారికి ప్రస్తుతం రైతుబంధు ఇస్తున్నాము. కొద్ది రోజుల్లోనే 5 ఎకరాల రైతులకు రైతుబంధు వేస్తాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కాంగ్రెస్ చెప్పిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఉన్నాం. నెల మొదటి రోజే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాము. మేము నిబద్ధత, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు వెళ్తున్నాం. పది లక్షల లోపు పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ముందు క్లియర్ చేశాం. 15,071 కోట్లు రైతు భరోసాకు కేటాయింపు చేశాం. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది గత ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా బిల్లులు పెండింగ్ లో పెట్టడం లేదు.' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

# గుండెపోటుతో సెకండ్ క్లాస్ విద్యార్థి మృతి



తరంగాలు-ఫిరోజాబాద్, ఈ మధ్య ఎన్నడూ లేని విధంగా చావు కబుర్లు వినాల్సి వస్తోంది. చిన్న వయసులోనే నిండు నూరేళ్లు నిండిపోతున్నాయి. ఇంతక ముందు ఇలాంటి వార్తలు ఎప్పుడూ కానరాలేదు. కానీ ఈ మధ్య అన్ని ఇలాంటి వార్తలే వినాల్సి వస్తోంది. చిన్న వయసులోనే గుండెపోటులు రావడమేంటో అర్థం కావడం లేదు. హఠాత్తు మరణాలు కన్నపేగుకు కడుపుకోత మిగిలిస్తున్నాయి. పట్టుమని పదేళ్లు కూడా లేవు. కానీ ఓ విద్యార్థి స్కూల్ ఆవరణలోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఈ ఘోర విషాదం ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లో చోటుచేసుకుంది. ఫిరోజాబాద్‌లో హన్స్ వాహిని పాఠశాలలో శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులంతా సంతోషంగా స్కూల్ ఆవరణలో ఆడుకుంటున్నారు. అంతే ఉన్నట్టుండి రెండో తరగతి చదువుతున్న చంద్రకాంత్ (8) అనే బాలుడు కుప్పకూలిపోయాడు. తోటి స్నేహితులు పైకి లేపే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే ఆ చిన్నారి ప్రాణాలు వదిలేశాడు. ఈ ఘటన పాఠశాలలోని సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. చంద్రకాంత్ పరిగెత్తుతుండగా అకస్మాత్తుగా పడిపోయాడు.. సహా విద్యార్థులు లేపే ప్రయత్నం చేసినా లేవలేదు. స్కూల్ టీచర్లు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. అతని మరణానికి కచ్చితమైన కారణం తెలియనప్పటికీ.. గుండెపోటుగా తెలుస్తోంది. చిన్నారి ఆకస్మిక మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరు విలపించారు. ఇదిలా ఉంటే వీడియో చూస్తుంటే.. సమయం మిట్ట మధ్యాహ్నం కావడం.. పైగా వేసవి కాలం. సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఆ సమయంలో చిన్న పిల్లలంతా ఆడుకుంటున్నారు. వడదెబ్బ తగిలి స్పృహ తప్పిపడిపోయినట్లుగా విజువల్స్‌లో స్పష్టంగా కనబడుతుంది. వాస్తవానికి ఆ సమయంలో విద్యార్థులను ఆడుకోనివ్వకూడదు. కానీ భగభగమండే ఎండలో ఆడుకోవడంతో ఎండ వేడిమికి స్పృహ కోల్పోయాడు. చిన్న వయసులో తల్లికి కడుపుకోత మిగిల్చి వెళ్లిపోయాడు. ఇకనైనా మధ్యాహ్న సమయాల్లో పిల్లల్ని ఎండల్లో ఆడనివ్వకుండా చూస్తే బాగుంటుందని నెటిజన్లు కోరుతున్నారు.

# అలరకులోయలో ఘోర ప్రమాదం

**-రెండు బైకులు ఢీ: నలుగురుమృతి**




తరంగాలు-అల్లూరి జిల్లా,: అరకులోయలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అరకులోయ మండలం గన్నెల రహదారిలో మాదల పంచాయతీ నంది వలస గ్రామం వద్ద బైక్‌లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. అరకులోయ-లోతేరు రహదారిలో గల నందివలస గ్రామంలో శుక్రవారం రాత్రి జాతర జరుగుతోంది. ఆ జాతరకు వెళ్లి వస్తున్న రెండు బైక్‌లను అరకులోయ నుంచి వెళుతున్న బైక్ దమ్మగుడి సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు సహా నలుగురు మృతి చెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చినలబుడు ప్రాంతానికి చెందిన బురిడీ హరి (17), గొల్లూరి అమలాకాంత్ (13) లోతేరు ప్రాంతానికి చెందిన త్రినాధ్ (32 ), భార్గవ్ (4)లు ప్రమాదంలో మృతి చెందారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# మళ్లీ జగన్‌దే అధికారం

**-సింగిల్‌గా పోటీచేసి అధికారంలోకి వస్తాం**
**-మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



తరంగాలు-అనంతపురం, ఈ ఎన్నికల్లో సింగిల్ గా పోటీ చేసి, అత్యధిక స్థానాలు సాధిస్తామని రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. నలభై రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. కులమతాలు, పార్టీలు చూడకుండా సీఎం జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకుని పథకాలు అమలు చేశారని అన్నారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్..

**-పార్టీ వీడిన మార్నేని రవీందర్‌రావు దంపతులు**

తరంగాలు-హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. మాజీ ఎంపీ సీతారాం నాయక్ బీఆర్ఎస్‌ను వీడుతున్న అని ప్రకటించిన మరునాడు ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతిలు బీఆర్ఎస్ వీడి మరికొద్దిసేపటి క్రితం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి సంక్షేమ లో రవీందర్ రావు, మధుమతి దంపతులు.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి సన్నిహితుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రధాన అనుచరుడిగా ఉన్న మార్నేని ఎన్నికల అనంతరం నాటి నుంచి పార్టీ మారుతాడన్న ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయన బీఆర్ఎస్ పార్టీకి అంటి ముట్టనట్లుగానే ఉంటూ వస్తున్నారు. పలుమార్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావులు మార్నేనితో చర్చలు జరిపినా ఆయన కాంగ్రెస్ లో చేరడం చర్చనీయాంశం గా మారింది.. ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వరుసగా బీఆర్ఎస్ నేతలు పార్టీ వేయడం బీఆర్ఎస్ ను వరుస షాక్‌లు కలవరపెడుతున్నాయి.

# నూతన ఎస్ఐ ని సన్మానించిన గిరిజన నాయకులు



తరంగాలు - మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ ను సన్మానించిన గిరిజన నాయకులు. శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన నాయకులు రూబీన్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు కు అభినందలు తెలియజేసిన టీయూ డబ్ల్యూయుజే

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ఇటీవల రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయిన వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి)ను టీయూ డబ్ల్యూయుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో శనివారం వద్దిరాజు స్వగృహం లో యూనియన్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సత్కరించడం సత్కరించారు.ఈసందర్భంగా జర్నలిస్టులు వద్దిరాజు రవిచంద్ర తో మాట్లాడారు. భవిష్యత్ లో ప్రజాకాంక్ష మేరకు రాజకీయ పరంగా మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్.జానీపాషా,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,మీడియా ఇంచార్జ్ పెరబోయిన తిరుపతి రావు,జిల్లా నాయకులు ముత్యాల కోటేశ్వరరావు,మందుల ఉపేందర్, జీవన్ రెడ్డి,వెంకట కృష్ణ,మురళి,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు Tharangalu Daily News Paper

## కులాంతర వివాహం చేసుకుందని సోదరి భర్త దారుణహత్య



తరంగాలు-బిజ్నోర్: సోదరి కులాంతర వివాహం చేసుకుందని పగ పెంచుకున్న వ్యక్తి, ఆమె భర్తను కాల్చి చంపాడు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని బిజ్నోర్‌లో చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. బిజ్నోర్‌లోని చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీరాపూర్ ఖాదర్ గ్రామంలో నిన్న రాత్రి హత్య జరిగింది. బాధితుడిని చాంద్‌పూర్‌లో నివాసం ఉంటున్న బ్రజేష్ సింగ్‌గా గుర్తించారు. బ్రజేష్ సింగ్ అదే గ్రామానికి చెందిన దివ్యని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరి వివాహాన్ని దివ్య కుటుంబం అంగీకరించలేదు. దీంతో ఇద్దరు పారిపోయారు. బ్రజేష్‌తో దివ్య సోదరుడు లవ్‌సిత్ స్నేహంగా ఉండేవాడు. అయితే, తన సోదరిని వివాహం చేసుకోవడంతో అతనిపై పగ పెంచుకున్నాడు. దివ్య కుటుంబం జనవరి 5, 2023న చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయమై కేసు కూడా నమోదు చేసింది. పెళ్లి తర్వాత చాలా నెలలుగా గ్రామానికి దూరంగా ఉన్న ఈ జంట, ఇటీవల తిరిగి గ్రామానికి వచ్చింది. శుక్రవారం రాత్రి బ్రజేష్ ఒంటరిగా కనిపించడంతో లవ్‌సిత్, అతని సహచరులు అతడిని కాల్చి చంపారు. బ్రజేష్ షెడ్యూల్డ్ కులానికి చెందిన వాడు కాగా, దివ్య ఓ సైనీ అని, ఇరువురు ఏడాది క్రితం వివాహం చేసుకున్నారని, దీంతో ఇరు కుటుంబాల మధ్య ఉద్రిక్తత పెరిగిందని ఎస్పీ నీరజ్ కుమార్ జాదౌన్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు లవ్‌సిత్‌ని అరెస్ట్ చేయగా, అతని సహచరుల కోసం గాలిస్తున్నారు.

## ఓటమి భయంతోనే దస్తగిరి కుటుంబంపై దాడి

**-టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**



తరంగాలు-అమరావతి,: ఓటమి భయంతోనే దస్తగిరి కుటుంబంపై జగన్ రౌడీలు దాడికి పాల్పడ్డారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బాబాయి బాత్రూం మర్డర్ కేసు మిస్టరీ వీడుతుందనే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రా యాన్ని మార్చలేరని జగన్ తెలుసుకోవాలన్నారు. వివేకా హత్య కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిపై వైసీపీ రౌడీల దాడి దుర్మార్గమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఒకవైపు చె÷-లలెల్లు, మరోవైపు వివేకా హత్యలో నిందితుడు దస్తగిరి వాస్తవాలు బహిర్గతం చేస్తారనే భయంతో జగన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడన్నారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాలకు, అకృత్యాలకు కాలం చెల్లిందన్నారు. వైఎస్ ఫ్యామిలీ నాలుగైదు దశాబ్దాలుగా పులివెందులను శాసించారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పుడు వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి ముసుగు తొలగిపోవడంతో పులివెందుల ప్రజలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారన్నారు. ఆ ఫ్రస్టేషన్లో దాడులకు తెగబడుతున్నాడన్నారు. కేసులు, దాడులు, దౌర్జన్యాలతో భయపెట్టి కాలం నెట్టుకు రావాలని చూస్తున్నారన్నారు. వివేకా హత్యకు గొడ్డలి అందించిన చేయి ఎవరిదో దస్తగిరి రెండు రోజుల క్రితం బయటపెట్టాడని అచ్చెన్నాయుడు తెలిపారు. జగన్ రెడ్డి హత్యా రాజకీయాలకు, దాడులు, దౌర్జన్యాలకు కాలం చెల్లిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇంకా నీ నియంతృత్వ పోకడలు, ఫ్యాక్షన్ వ్యవహారం చెల్లదన్నారు. దస్తగిరి తండ్రిపై దాడి చేయడంతోనే పులివెందులలో జగన్ రెడ్డి ఓటమి ఖరారైపోయిందన్నారు. తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేయాలన్నారు. దస్తగిరి కుటుంబానికి కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని అచ్చెన్నాయుడు కోరారు.

# కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ

**-సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్‌ల టాటా**
**-పార్టీని వీడి బిజెపిలో చేరిన సీనియర్ నేతలు**



తరంగాలు-భోపాల్,:లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ కాంగ్రెస్‌ను వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాంగ్రెస్ నేతలు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు సురేష్ పచౌరీని ఆ పార్టీ మూడుసార్లు రాజ్యసభకు పంపింది. 1990 96 మధ్య రాజ్యసభ సభ్యుడు, రెండోసారి 1996 2002 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2002 నుండి 2008 వరకు మూడోసారి పెద్దల సభకు పంపింది కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నాయకుడు సురేష్ పచౌరి గాంధీ కుటుంబానికి సన్నిహితుడిగా పేరుంది. పచౌరీ 1981 83లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 85లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 1985 88లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 90లో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1990లో హోం, రక్షణ మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు, 1990 96లో రాజ్యసభ సభ్యుడు, 1995 96లో కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖ సహాయ మంత్రి, 1996 2002 సంవత్సరంలో రాజ్యసభ సభ్యుడు, 2000 సంవత్సరంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ (ప్యానెల్), 2002 2008లో రాజ్యసభ సభ్యుడు, 2004లో చీఫ్ విప్ రాజ్యసభ సభ్యుడు, 2004 2008 మధ్య కాలంలో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సభ్యులుగా కొనసాగారు. 2008 2011లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్‌లోని ముఖ్య నాయకులందరూ బీజేపీలో చేరుతున్నారని మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం దిక్కులేనిదిగా అభివర్ణించారు. స్వాతంత్ర్యం తర్వాత మహాత్మా గాంధీ కాంగ్రెస్ స్వాతంత్ర్య ఉద్యమమని, కాంగ్రెస్‌ను వెంటనే రద్దు చేయాలని, కొత్త పార్టీ పెట్టుకోవాలని సూచించారన్నారు. కానీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధికార స్వార్థంతో కాంగ్రెస్‌ను రద్దు చేయకుండా ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు శివరాజ్ సింగ్ చౌహాన్. 'జవహర్‌లాల్ నెహ్రూ మహాత్మా గాంధీ కోరికను నెరవేర్చలేదు, కానీ రాహుల్ గాంధీ ఈ కోరికను నెరవేర్చిన తర్వాత మాత్రమే నిట్టూర్పు విడిచిపెడతారు. కాంగ్రెస్ నాయకత్వంతో విసిగిపోయిన వారి ముఖ్య నాయకులు ఒక్కొక్కరుగా బీజేపీలో చేరుతున్నారు అని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

# మెజార్టీ సీట్లు లక్ష్యంగా బిజెపి అడుగులు

**-సీతారాం నాయక్, జలగం ప్రసాద్‌లకు గాలం**
**-ఇద్దరూ చేరితే మహబూబాబాద్, ఖమ్మంలలో పోటీ**

తరంగాలు-హైదరాబాద్, ఓ వైపు తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో ఉన్న బిజెపి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. బలమైన అభ్యర్థులను చేర్చుకోవడం ద్వారా రంగంలోకి దిగుతోంది. ఈ క్రమంలో తాజాగా మహబూబాబాద్ నుంచి ప్రొఫెసర్ సీతారాం నాయక్ పోటీ దాదాపుగా ఖాయం అయినట్లే. అలాగే ఖమ్మం నుంచి కూడా జలగం ప్రసాద్ పేరు దాదాపు ఖరారు అయినట్లేనని అంటున్నారు. ఢిల్లీలో అత్యవసరంగా సమావేశం అవుతున్న బిజెపి కేంద్రకమిటీ తెలంగాణ రెండోజాబితాను ఖరారు చేస్తుందని తెలుస్తోంది. ఇందుకోసం బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పిలుపు వచ్చింది. బహుశా ఆదివారం రెండో జాబితా ఖరారు కానుంది. పార్లమెంట్ ఎన్నికల తరుణంలో తెలంగాణ రాజకీయాల్లో వలసలు హాట్‌టాపిక్‌గా మారాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలకు బీజేపీ గాలం వేస్తోంది. ఇప్పటికే నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను తమ పార్టీలో బీజేపీ చేర్చుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బలపడేందుకు బీఆర్ఎస్‌లోని మరికొంతమంది కీలక నేతలను పార్టీలోకి బీజేపీ ఆహ్వానిస్తోంది. బీఆర్ఎస్‌ను బలహీనం చేయడం ద్వారా ఆ పార్టీ ఓట్లు తమవైపు మళ్లుతాయని కమలదళం ఆశిస్తోంది. బీఆర్ఎస్ బలహీనపడేలా చేసేందుకు ఆ పార్టీని నేతలను చేర్చుకుంటోంది. అందులో భాగంగా తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌ను చేర్చుకునేందుకు చర్చలు జరుపుతోంది. మహబూబాబాద్ బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భేటీ అయ్యారు. హనుమకొండలోని సీతారాం





నివాసానికి వెళ్లిన కిషన్ రెడ్డి.. ఆయనతో చర్చలు జరిపారు. బీజేపీలో చేరితే తగిన ప్రాధాన్యం ఇస్తామంటూ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీనికి అనుగుణంగా సానుకూలా నిర్ణయం తీసుకుంటానంటూ కిషన్ రెడ్డికి సీతారాం నాయక్ చెప్పినట్లు తెలుస్తోంది. సీతారమ్ నాయక్ కూడా బిఆర్ఎస్ నాయకత్వంతో విముఖంగా ఉన్నారు. ఆయనను పార్టీ ఇప్పటి వరు దూరం పెడుతూ వచ్చింది. రాజ్యసభ, ఎమ్మెల్సీ ఆశ చూపినా నెరవేర్చలేదు. దీంతో ఆయన బిజెపిలో చేరి అదష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీలో చేరిన క్రమంలో.. సీతారాం నాయక్‌ను స్వయంగా కిషన్ రెడ్డి కలిసి పార్టీలోకి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. సీతారాం నాయక్ పార్టీ మారే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పెద్దల సభకు వెళ్లాలని సీతారాం నాయక్ భావించారు. కానీ మళ్లీ వద్దిరాజు రవిచంద్రకే కేసీఆర్ అవకాశం కల్పించారు. దీంతో గత కొంతకాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న సీతారాం నాయక్.. ఆ పార్టీ కార్యక్రమాల్లో కూడా ఎక్కడా పాల్గొనడం లేదు. దీంతో వేరే పార్టీలోకి జంప్ అవుతారనే ప్రచారం జరుగుతున్న క్రమంలో కిషన్ రెడ్డితో భేటీ కావడం హాట్‌టాపిక్‌గా మారింది. సీతారాం నాయక్ 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మహబూబాబాద్ ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 34, 992 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో సీతారాం నాయక్‌కు 3.20,569 ఓట్లు రాగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బలరాం నాయక్‌కు 2,85,577 ఓట్లు పోలయ్యారు. ఇక టీడీపీ నుంచి బరిలోకి దిగిన బానోతు మోహన్‌లాల్‌కు 2,15,904 ఓట్లు వచ్చాయి. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి మాలోత్ కవితకు బీఆర్ఎస్ సీటు కేటాయించగా.. ఆమె గెలుపొందింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 25,487 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఏదైనా నామినేటెడ్ పదవి కూడా సీతారాం నాయక్‌కు ఇవ్వలేదు. రాజ్యసభ సీటు కూటా కేటాయించకపోవడంతో అసంతృప్తితో ఉన్నారు. తాజాగా మరోమారు మాలోత్ కవితకు సీటు ఇచ్చారు. మహాబూబాద్ ఎంపీ అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది. సీతయ్య, హుస్సేన్ నాయక్ పేర్లను పరిశీలిస్తోంది. అయినా మరింత బలమైన నేత కోసం బీజేపీ వెతుకులాట మొదలుపెడుతుంది. అందులో భాగంగా సీతారాం నాయక్‌ను కిషన్ రెడ్డి సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆయన పార్టీలో చేరితే టికెట్ కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఖమ్మం నుంచి మాజీ సిఎం జలగం వెంగళరావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే జలగం ప్రసాదరావు కూడా బిజెపికి టచ్‌లో ఉన్నారు. మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా ఆయన మంతనాలు జరిపినట్లు సమాచారం. ఆమన కూడా ఖమ్మంలో బలమైన అభ్యర్థి కాగలడని బిజెపి యోచిస్తోంది.

# మరోసారి బీజేపీ గెలిస్తే రాజ్యాంగానికే ప్రమాదం

**- మతరాజ్య స్థాపనకు ఆ పార్టీ కుట్రలు**
**- ప్రజల నరనరాల్లో మత మౌఢ్యాన్ని ఎక్కించే ప్రయత్నం**
**- ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం**
**- ఇక్కడి కాంగ్రెస్ పాలనలో సైతం పౌరహక్కులపై అప్రకటిత నిషేధం**
**-నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి**
**- పౌరహక్కుల సంఘం 50వ వార్షికోత్సవ సదస్సు పిలుపు**

తరంగాలు- హైదరాబాద్

" దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది. ప్రజల నరనరాల్లో హిందూత్వ మౌఢ్యాన్ని ఎక్కించి జాతుల మధ్య, ప్రజల మధ్య వైషమ్యాల్ని పెంచుతోంది. 2024లో ఆ పార్టీ మరోసారీ గెలిస్తే ఆర్ఎస్ఎస్ వందో వార్షికోత్సవమైన 2025 నాటికి ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు రంగం సిద్దం చేస్తుంది. భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదం వస్తుంది. ప్రశ్నించే గొంతుకలను ఎన్ఐఏ లాంటి దర్యాప్తు సంస్థలతో అణచి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐక్యంగా




ఉద్యమించి ఇండియాను ఫాసిస్టు దేశంగా మార్చే కుట్రలను తిపికొట్టాలి" అని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. పౌరహక్కుల సంఘం 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని "ఫాసిజాన్ని వ్యతిరేకిద్దాం ప్రజాస్వామిక హక్కులకై పోరాడుతాం" అనే నినాదంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త హర్షమందర్ మాట్లాడుతూ "ఒక ముస్లిం యువకుడు రైలు పట్టాలపై నడుచుకుంటూ పోతుంటే ఓ కానిస్టేబుల్ అతన్ని కాల్చి చంపుతాడు. ఓ ముస్లిం బాలుడు గణేష్ మంటపంలోకి చొరబడ్డారని అతన్ని చితక బాదుతారు. ఎక్కడికి పోతోంది ఈ దేశం? మోడీ నేతృత్వలోని బీజేపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ఓ వర్గంపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ ప్రజల మద్దతు సైతం ఇందుకు కూడగడతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసం వారి మెదళ్లలో మతం అనే డ్రగ్‌ను జొప్పిస్తోందని అన్నారు. కాషాయ దళం మరోసారి గద్దెనెక్కితే రాజ్యాంగం ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సెక్యూలర్ అనే పదాన్ని, రాజ్యాంగ పీఠికలనుంచి తొలగించి దాన్ని కోరలు లేని పాములా మారుస్తున్నారు. దేశ విభజన సందర్భంగా పాకిస్తాన్ ముస్లిం దేశంగా మారితే గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి పరిణితి చెందిన రాజకీయ నాయకులు, మేధావులు భిన్నత్వంలో ఏకత్వం పరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రూపొందించి భారత్‌ను ప్రపంచం మెచ్చే ప్రజాస్వామ్య దేశంగా మార్చారని గుర్తు చేశారు. ఈ రకంగా లౌకిక స్ఫూర్తితో ఏర్పడ్డ ప్రజాస్వామ్యానికి మోడీ సర్కార్ వల్ల ప్రమాదం ఏర్పడ్డ నేపథ్యంలో ప్రజలందరూ ఐక్యంగా పోరాడలని హర్షమందర్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

# క్వింటా రూ.17 వేలకు పైనే..

**-13 ఏళ్ల తర్వాత రికార్డు ధర పలికిన పసుపు ధర**



తరంగాలు-నిజామాబాద్,: పసుపు రైతులకు మంచిరోజులొచ్చాయి. కొద్దిరోజులుగా పసుపు పంటకు గిట్టుబాటు ధర పెరుగుతుంది. నిజామాబాద్ మార్కెట్ యార్డులో గరిష్ఠంగా.. క్వింటా పసుపు ధర రూ.17,011 పలికింది. ఇప్పటి వరకూ ఉన్న ధరల్లో ఇదే ఆల్ టైమ్ రికార్డు అంటున్నారు. 2011లో క్వింటా పసుపు ధర రూ.16,166 పలుకగా.. ఇప్పటి వరకూ అదే రికార్డు ధరగా ఉంది. తాజాగా 17 వేలకు చేరడంతో ఆ రికార్డు బ్రేక్ అయింది. నిజామాబాద్ పసుపు మార్కెట్ యార్డుకు.. నిజామాబాద్, ఆర్మూర్, జగిత్యాల ప్రాంతాల నుంచి పసుపు రైతులు నిజామాబాద్ మార్కెట్ యార్డులోనే పసుపు అమ్మకాలు జరుపుతుంటారు. ఇప్పుడు రికార్డు స్థాయిలో ధర పలుకుతుండటంతో పసుపు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 13 ఏళ్ల తర్వాత పసుపుకు రికార్డు ధర వచ్చిందంటున్నారు. ఇన్నాళ్లు పసుపు పండించి నష్టపోయిన వారంతా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. పసుపుకు ఈ స్థాయిలో ధర రావడంపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. నిజామాబాద్ కు కేంద్రం పసుపుబోర్డు ఏర్పాటు చేయడంతోనే ఇది సాధ్యమైందన్నారు. పూర్తిస్థాయిలో బోర్డును ఏర్పాటు చేశాక.. మరింత రికార్డు ధర వస్తుందని, ఈ రికార్డును తామే తిరగరాస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018-19లో పసుపు ఎగుమతులు లక్ష 33 వేల 600 టన్నులు ఉంటే.. ఇప్పుడు అది లక్ష 70 వేల 25 టన్నులకు పెరిగిందన్నారు. ఐదేళ్లలో పసుపు ఎగుమతులు 35 వేల టన్నుల మేర పెరిగిందని వివరించారు. పసుపు ఎగుమతి పెరిగి.. దిగుమతి తగ్గడం శుభపరిణామని తెలిపారు. ఆసియాలోనే నిజామాబాద్ పసుపుకు డిమాండ్ ఉందన్నారు.

# గజ్వేల్‌లో బిఆర్ఎస్‌కు షాక్

-బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన నేతలు
-కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం



తరంగాలు-సిద్దిపేట,: ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు పార్టీని వీడుతున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తుముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మాజీ ఎంపీపీ అనంతుల పద్మ - నరేందర్ , వంద మందికి పైగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన నియంతృత్వంతో అప్రజాస్వామ్యంగా కొనసాగిందన్నారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రగతి భవన్ కంచెలు బద్దలు కొట్టామని.... ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పులే ప్రజా భవన్‌గా మార్చుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేశామని చెప్పుకొచ్చారు. పేదలకు ఎంతగానో ఉపయోగపడే 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేశామన్నారు. 11 నుంచి ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఈ ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు పోవాలంటే దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే మరింత ముందుకు పోదామని... కేంద్రం సహకారం ఇస్తే మంచిది.. లేకపోతే బరాబర్ కొట్లాడతామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని.. దళితులకు 3 ఎకరాల భూములు ఇవ్వలేదని.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌తో పాటు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# ఉత్తరాంధ్రపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా ఫోకస్

-కీలక నేతలతో వైఎస్ జగన్ ప్రత్యేక సమావేశం



తరంగాలు-విశాఖ,: ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్రపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. పరిపాలనా రాజధానిగా విశాఖను ప్రకటించిన తర్వాత ఉత్తరాంధ్రలో మళ్ళీ తిరిగి పాగవేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందులో భాగంగా 2019 ఫలితాలకు ఏమాత్రం తగ్గకుండా త్వరలో జరగబోయే ఎన్నికల్లో విజయం సాధించేలా అడుగులు వేస్తోంది. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల 34 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి.. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో అనుసరించాల్సిన వ్యూహాలు, పోల్ మేనేజ్మెంట్, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఉన్న పార్టీ పరిస్థితి ఏంటి, నియోజకవర్గంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఇక ఎన్నికల్లో మూడు పార్టీలు ఏకమై వస్తున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గంలో పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అనే దానిపై దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటన ముగిసిన నేపథ్యంలో అభ్యర్థులంతా నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గాలకు సంబంధించి సమన్వయకర్తలే దాదాపుగా అభ్యర్థుల జాబితా ఉండే అవకాశం ఉందని అందులో భాగంగానే ప్రత్యేకంగా వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలతో సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశం తరువాత ఇకపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో మార్పులు ఉండబోవని సమావేశానికి హాజరైన వారే దాదాపు అభ్యర్థులనే సంకేతాలను బలంగా ప్రజల్లోకి తీసుకుళ్లే ప్రయత్నం చేసింది. ఉత్తరాంధ్రపై వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడానికి ప్రధాన కారణం.. తెలుగుదేశం పార్టీ బలంగా ఉందన్న ప్రచారానికి చెక్ పెట్టడం కోసమని అంటుంది వైసిపి అధిష్టానం. పరిపాలన రాజధానిగా విశాఖపట్టణాన్ని ప్రకటించిన నాటి నుంచి ఏపీ రాజకీయం మొత్తం ఉత్తరాంధ్ర ,అమరావతి కేంద్రంగా తిరుగుతోంది. ఈ నేపథ్యంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని నిరోధించేలా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలని సజ్జలరామకృష్ణా రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఆ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.ఇక పొత్తులకు సంబంధించిన అంశంలో నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పొత్తుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ఖచ్చితంగా విజయం సాధిస్తుందని ధైర్యం చెప్పారు. అయితే నేతలంతా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇప్పటివరకు సీఎం జగన్మోహన్ రెడ్డి వరుసగా పర్యటనలు చేయడం మరోవైపు రీజనల్ కోఆర్డినేటర్లు సమీక్షలు చేయడం మాత్రమే జరిగిందని.. రాబోయే నెల రోజులు అత్యంత కీలకమని ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నాటి నుంచి ప్రతి నాయకుడు కార్యకర్తల్లో ఉండాలని సూచించారు ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డి. తాను ఇప్పటికే విశాఖ కేంద్రంగా నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేస్తున్నానని ఇకపై సమీక్షలు ఉండే అవకాశం లేదని పూర్తి బాధ్యతలను నేతలే భుజానికి ఎత్తుకోవాలని సూచిస్తున్నారు. అందులో భాగంగానే ఈరోజు జరిగిన సమీక్ష సమావేశంలో పోల్ మేనేజ్మెంట్, బూత్ కమిటీల బలోపేతం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు.


# 112 ఏళ్ల చారిత్రక రికార్డ్‌ను సమం చేసిన రోహిత్ సేన

భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా, మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో టీం ఇండియా వరుస విజయాలను నమోదు చేసింది. దీంతో భారత జట్టు 112 ఏళ్ల రికార్డును సమం చేసింది. ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ ఘన విజయంతో టీమిండియా చారిత్రక రికార్డు సృష్టించడం విశేషం. టెస్టు క్రికెట్‌లో తొలి మ్యాచ్‌లో ఓడి ఆ తర్వాత 4-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియాకు ప్రత్యేక రికార్డు ఉంది. ఇంతకుముందు టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలాంటి అరుదైన ఫలితాలు 3 సార్లు మాత్రమే వచ్చాయి. 1897-98, 1901-02లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఓడిపోయి, ఆ తర్వాత రెండుసార్లు 4-1 తేడాతో సిరీస్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత 1912లో ఇంగ్లండ్ జట్టు ఇలాంటి ఘనత సాధించింది.ఇప్పుడు వరుసగా 112 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్ జట్టును 4-1 తేడాతో ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది టీమిండియా. దీంతో తొలి మ్యాచ్‌లో ఓడి 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమ్ఇండియా ప్రపంచంలో మూడో జట్టుగా నిలిచింది. కీలక ఆటగాళ్ల గైర్హాజరీలో టీమ్ ఇండియా ఇలాంటి అరుదైన రికార్డును లిఖించడం ఇక్కడ ప్రస్తావించదగ్గ విషయం. విరాట్ కోహ్లి, మహ్మద్ షమీ, కేఎల్ రాహుల్ (తొలి మ్యాచ్ ఆడాడు), అజింక్యా రహానే, ఛతేశ్వర్ పుజారా వంటి స్టార్ ఆటగాళ్లు లేకుండానే భారత్ 4-1తో పటిష్టమైన ఇంగ్లండ్ జట్టును ఓడించింది. ఈ అపూర్వ విజయాన్ని నమోదు చేసిన రోహిత్ సేన.. సరికొత్త చరిత్ర సృష్టించడం విశేషం.




# ధర్మశాలలోనూ సర్ఫరాజ్ దూకుడు

భారత జట్టు యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మంచి దూకుడు మీద ఉన్నాడు. తాజాగా ధర్మశాల వేదికగా ఇంగ్లండ్ తో జరుగుతున్న ఐదో టెస్టులోనూ అర్ధ సెంచరీ కొట్టాడు. తద్వారా తన టెస్ట్ కెరీర్‌లో మూడో అర్ధ సెంచరీని నమోదు చేశాడు . రాజ్‌కోట్ టెస్టులో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన సర్ఫరాజ్.. తాను ఆడిన రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు ధర్మశాల టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో మరోసారి హాఫ్ సెంచరీ సాధించాడు. సర్ఫరాజ్ ఖాన్ హాఫ్ సెంచరీతో ఒకరు కాదు ఇద్దరు కాదు ముగ్గురు భారత ఆటగాళ్ల కెరీర్‌కు తెరపడిందంటున్నారు క్రికెట్ నిపుణులు. వారు ఎవరనే వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మశాల టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ హాఫ్ సెంచరీతో భారత వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా పునరాగమనానికి బ్రేక్ పడింది. 36 ఏళ్ల పుజారా ఈ ఏడాది రంజీ ట్రోఫీలో చాలా పరుగులు చేశాడు. అయితే అతనికి భారత జట్టులో చోటు దక్కలేదు. విరాట్ కోహ్లీ సిరీస్ నుంచి నిష్క్రమించిన తర్వాత పుజారా తిరిగి జట్టులోకి వస్తాడనే ఆశలు చిగురించాయి. కానీ అతని స్థానంలో రజత్ పాటిదార్‌కు స్థానం కల్పించారు. విశాఖపట్నం టెస్టుకు కేఎల్ రాహుల్ దూరం కావడంతో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. అయితే రాహుల్ మొత్తం సిరీస్ నుంచి నిష్క్రమించడంతో మళ్లీ పుజారా పేరు తెరపైకి వచ్చింది. అయితే సెలక్టర్లు మాత్రం సర్ఫరాజ్ ఖాన్ పైనే నమ్మకముంచారు.భారత జట్టు యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మంచి దూకుడు మీద ఉన్నాడు. తాజాగా ధర్మశాల వేదికగా ఇంగ్లండ్ తో జరుగుతున్న ఐదో టెస్టులోనూ అర్ధ సెంచరీ కొట్టాడు. తద్వారా తన టెస్ట్ కెరీర్‌లో మూడో అర్ధ సెంచరీని నమోదు చేశాడు .



రాజ్‌కోట్ టెస్టులో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన సర్ఫరాజ్.. తాను ఆడిన రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించాడు. ఛతేశ్వర్ పుజారా తర్వాత అజింక్యా రహానేకు కూడా టీమ్ ఇండియా తలుపులు మూసేసినట్లే. 2024 రంజీ ట్రోఫీలో ముంబయికి కెప్టెన్‌గా వ్యవహరించనున్న అజింక్య రహానే ఇప్పటివరకు బ్యాట్‌తో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. దీంతో భారత జట్టు తరఫున 100 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాలనే అజింక్యా రహానే కల నెరవేరేలా కనిపించడం లేదు.సర్ఫరాజ్‌ఖాన్ ఫామ్‌తో హనుమ విహారి టీమ్ ఇండియా అవకాశలు మూసుకుపోయినట్లే. విహారి భారత్ తరఫున 16 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు, కానీ టెస్టుల్లో మాత్రం తన సత్తా చాటలేకపోయాడు. 2022లో భారత్ తరఫున చివరి టెస్టు మ్యాచ్ ఆడిన విహారి.. ఆ తర్వాత టీమ్ ఇండియాకు తిరిగి రాలేకపోయాడు. ఇప్పుడు సర్ఫరాజ్ ఖాన్ ఆట తీరుతో విహారి పునరాగమనం ఇక కష్టమే.

# స్పోర్ట్స్

## చెత్త రికార్డు ఖాతాలో వేసుకున్న అశ్విన్!



ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు కెరీర్‌లో వందో టెస్ట్ అన్న విషయం తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన యాష్.. బ్యాటింగ్‌లో మాత్రం నిరాశపరిచాడు. 5 బంతులు ఎదుర్కొని డకౌట్ అయ్యాడు. దాంతో చిరస్మరణీయ టెస్టులో అశ్విన్ ఓ చెత్త రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. వందో టెస్ట్‌లో డకౌటైన మూడో భారత క్రికెటర్‌గా రికార్డుల్లో నిలిచాడు. వందో టెస్ట్‌లో డకౌటైన తొలి భారత క్రికెటర్‌గా దిలీప్ వెంగసర్కార్ (1988) ఉన్నాడు. ఈ జాబితాలో చతేశ్వర్ పుజారా (2023) రెండో స్థానంలో ఉండగా.. రవిచంద్రన్ అశ్విన్ (2024) మూడో స్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా వందో టెస్ట్‌లో డకౌటైన తొమ్మిదో ఆటగాడిగా యాష్ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. వందో టెస్ట్‌లో డకౌటైన తొలి ఆటగాడు వెంగసర్కార్ కావడం విశేషం. అలెన్ బోర్డర్ (1991), కోట్నీ వాల్ష్ (1998), మార్క్ టేలర్ (1998), స్టీఫెన్ ఫ్లెమింగ్ (2006), బ్రెండన్ మెక్‌కల్లమ్ (2016), అలిస్టర్ కుక్ (2019), చతేశ్వర్ పుజారా (2023) తమ వందో టెస్ట్‌లో డకౌట్ అయ్యారు.ఇక ఐదో టెస్ట్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ పటిష్ట స్థితిలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 473 పరుగులు చేసింది. దాంతో 255 పరుగుల ఆధిక్యంలో రోహిత్ సేన కొనసాగుతుంది. కుల్దీప్ యాదవ్ (27), జస్ప్రీత్ బుమ్రా (19) క్రీజ్‌లో ఉన్నారు. రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్ (110) సెంచరీలు చేయగా.. యశస్వి జైస్వాల్ (57), దేవ్‌దత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్ (56) హాఫ్ సెంచరీలు చేశారు.

## పాయింట్ల పట్టికలో భారీ మార్పులు..




మహిళల ప్రీమియర్ లీగ్ టోర్నీ రెండో ఎడిషన్ ఉత్కంఠగా జరుగుతోంది. ఫిబ్రవరి 23న ప్రారంభమైన ఈ మెగా క్రికెట్ టోర్నీలో ఇప్పటికే 15 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. మార్చి 8 ( శుక్రవారం) ఢిల్లీలో ఢిల్లీ క్యాపిటల్స్‌పై యూపీ వారియర్స్ ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. దీంతో 2024 పాయింట్ల పట్టికలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టు అగ్రస్థానంలో ఉంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచి రెండింట్లో ఓడి మొత్తం ఎనిమిది పాయింట్లు సాధించింది. ఢిల్లీ రన్ రేట్ ం1.059. ఇక హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ మహిళల జట్టు రెండో స్థానంలో ఉంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచి రెండు మ్యాచ్‌లు ఓడి 8 పాయింట్లు సాధించింది. ముంబై రన్ రేట్ ం0.375. స్మృతి మంధాన సారథ్యం వహిస్తోన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి, మూడింటిలో ఓడిన ఆర్సీబీ మొత్తం 6 పాయింట్లతో 3వ స్థానంలో ఉంది. బెంగళూరు రన్ రేట్ ం0.038. ఇక యూపీ వారియర్స్ ఆర్సీబీ చేతిలో ఓడి నాలుగో స్థానానికి పడిపోయింది. ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో 4 గెలిచి 3 ఓడిపోయి 6 పాయింట్లు సాధించింది. రన్ రేట్ -0.365 మాత్రమే. ఇక మహిళల ప్రీమియర్ లీగ్ 2024 ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టు పరిస్థితి బాగా లేదు. ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో నాలుగింటిలో ఓడింది. కేవలం ఒక్క మ్యాచ్‌లో గెలిచి 2 పాయింట్లు సాధించింది. రన్ రేట్ కూడా -1.278 మాత్రమే.

# సస్పెన్స్ థ్రిల్లర్ మూవీలో ఎస్తర్



ఎస్తర్ 'మాయ' సినిమాలో కథానాయకురాలిగా నటించింది. ఈ సినిమా వచ్చే వారం మార్చి 15న విడుదలవుతోంది. రమేష్ నాని ఈ సినిమాకి దర్శకుడు, కాగా రాజేష్ నిర్మాత. ఒక సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు లంచ్ టైములో ఈ కథ వచ్చి దర్శకుడు రమేష్ నాని చెప్పారని, వెంటనే నచ్చి ఒకే చేసానని ఎస్తర్ చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తూ వుంటాయని, అందరూ చూడాల్సిన సినిమా అని ఎస్తర్ చెప్పారు. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని చెపుతోంది ఎస్తర్. అయితే ఆ రెండు ఎలెమెంట్స్ కాకుండా, ఈ సినిమాలో భావోద్వేగాలకు పెద్దపీట వేశారని చెపుతోంది. ఈ సినిమాకి పనిచేసిన దర్శకుడు, నిర్మాత, ఎడిటర్ దగ్గర నుండి చాలామంది కొత్తవారు పనిచేశారని చెప్పింది. ఇలా ఒక కొత్త టీముతో పనిచెయ్యడం తనకి చాలా హ్యాపీగా వుంది అని చెపుతోంది. తాను ఇంతకు ముందు 'డెవిల్' అనే సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ పాత్ర వేశానని, అలాగే ఇంకా కొన్ని సినిమాల్లో కూడా చిన్న పాత్రలు చేశానని, కానీ ఈ సినిమాల్లో ప్రధాన పాత్రలో కనపడతాను అని చెపుతోంది. క్యారెక్టర్ పాత్రలో ఎస్తర్ చేసింది, అందుకని ఆమెకి ఇంకా కథానాయిక పాత్రలు రావు అని చాలామంది అనుకునేవాళ్లు. వాళ్ళ ఈ సినిమాలో హర్రర్, థ్రిల్లర్, భావోద్వేగాలుంటాయి. అలాగే ఈ సినిమా ఒక ఫిమేల్ సెంట్రిక్ మూవీ. ఈ సినిమా థీమ్ కొత్తది, ఇది నాకు మంచి పేరు తీసుకు వస్తుంది అని అనుకుంటున్నాను అని చెప్పింది ఎస్తర్. ఎందుకంటే నేను ఈ సినిమాలో చేసిన పాత్ర ఇంతవరకు చెయ్యలేదు, చాలా కొత్తగా కనపడతాను ఇందులో. ఒక పక్క 'మాయ' ప్రచారాలు చేస్తూనే, ఇంకో పక్క కొత్త సినిమాల షూటింగ్ డే అండ్ నైట్ షూట్ చేస్తున్నాను. రెండు మూడు సినిమాలు ఒకేసారి చేస్తున్నాను, షూటింగ్ కూడా ఒక సినిమా పగలు చేస్తే, ఇంకో సినిమా రాత్రి చేస్తున్నాను. మధ్యలో ఎప్పుడైనా టైము దొరికితే 'మాయ' సినిమాకి ప్రచారాలు చేస్తున్నాను అని చెప్పింది ఎస్తర్.




## విడాకుల వార్తలకు నయన్ చెక్


విఘ్నేశ్ శివన్, నయనతార విడిపోతున్నట్లు కొంతకాలంగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజాగా నయనతార భర్తను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం.. మళ్లీ కొంతసేపటికి ఫాలో చేయడం. 'నేను సర్వం కోల్పోయాను' అని పోస్ట్ పెట్టడం. మళ్లీ దాన్ని డిలీట్ చేయడం.. ఇవన్నీ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే వీరు ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు. కవల పిల్లలతో కలిసి వెకేషన్‌కు ఫారిన్ టూర్ వెళ్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. అలాగే, నయనతార ఫొటోలను షేర్ చేసిన విఘ్నేశ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి ఆమె రిప్లై ఇస్తూ.. 'నన్ను ఇంత గొప్ప మహిళగా మార్చినందుకు ధన్యవాదాలు' అంటూ హార్ట్ ఎమోజీలు పెట్టారు. ఫారిన్‌లో ఎంజాయ్ చేస్తోన్న వీడియోలను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ప్రస్తుతం అవి ఎక్స్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో విడాకుల రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడినట్లైంది. ఇప్పటి వరకు తెలుగు, తమిళ భాషల్లో సత్తా చాటిన నయనతార గతేడాది 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. షారుక్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రం రూ.1000కోట్లకు పైగా వసూళ్లు చేసింది. ప్రస్తుతం 'టెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్దార్థ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. శశికాంత్ తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కుముద అనే పాత్రలో కనిపించనున్నారు.

## పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న భీమా

### ప్రేక్షకుల ఆదరణ మరువలేనిదన్న గోపీచంద్



గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు,, ÷ట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది. కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.



## సాయిధరమ్ తేజ్ కొత్త అవతారం

మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను కూడా విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్. 'నా మాతృమూర్తి విజయదుర్గగారికి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. మా మావయ్యలు చిరంజీవిగారు, నాగబాబు, అలాగే నా గురువు పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో పాటు నా కెరీర్ బిగినింగ్‌లో ఎంతో సహకరించిన నా నిర్మాత దిల్‌రాజుగారి సపోర్ట్‌తో నా జీవితంలో ఇదో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభం. నా మిత్రులు నవీన్ విజయ్‌కృష్ణ, హర్షిత్ శ్రీలతో కలిసి చేసిన 'సత్య' షార్ట్ ఫిల్మ్‌తో అసోసియేట్ కావడం ఆనందంగా ఉందని ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఇక పేరు మార్పుపై మాట్లాడుతూ... తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ సంస్థను నెలకొల్పాలనే కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందని, దానికి విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరు పెట్టానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'సత్య' ప్రెస్ మీట్ వేదికగా ఆ సంగతి చెప్పారు.తన కొత్త సినిమా 'గాంజా శంకర్' ఆగిపోయిందనే విషయంపై విలేకరి స్పందన కోరగా.. ఓ వెబ్‌సైట్‌లో ఆ సినిమా నిలిచిపోయిందనే ఆర్టికల్ చదివానని, ఆ తర్వాత అప్‌డేట్ గురించి తనకు తెలియదని సాయి తేజ్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఆ సైట్ రాసిన వార్త వల్లే ఆ విషయం తనకు తెలిసిందన్నారు. రామ్ చరణ్‌తో కలిసి నటించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. 'నాగబాబు, పవన్ కల్యాణ్ మావయ్యలతో కలిసి నటించా. తర్వాత చిరంజీవి మామయ్యతో కలిసి తెరను పంచుకోవాలనేది లక్ష్యం. ఆ డ్రీమ్ పూర్తయ్యాక మా ఫ్యామిలీలోని ఇతర హీరోలతో కలిసి నటిస్తా' అని అన్నారు. సాయి ధరమ్, కలర్స్ స్వాతి ప్రధాన పాత్రల్లో నటించిన లఘు చిత్రమే 'సత్య'. నవీన్ విజయ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ మ్యూజికల్ షార్ట్ ఫిల్మ్ పలు అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. ఇటీవల నిర్వహించిన టౌలౌజ్ షార్ట్స్ ఫెస్ట్ (ఫ్రాన్స్)లో ప్రదర్శితమై, ఎనిమిది అవార్డులు, ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్స్‌లో రెండు పురస్కారాలు కైవసం చేసుకుంది. ఇంతవరకు నటుడిగా తెరపై వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించిన ఆయన.. ఇప్పుడు చిత్ర నిర్మాతగానూ మారుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానుల తో పంచుకున్నారు. మామయ్యల ఆశీస్సులతో ఇది సాధ్యమైందంటూ పోస్ట్ పెట్టారు. కొత్త ప్రొడక్షన్ హౌస్‌కు 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే పేరు పెట్టినట్లు తెలిపారు. 'నాకెంతో ఇష్టమైన మా అమ్మ పేరు మీద.. ఆవిడకు నేనిచ్చే బహుమతిగా నిర్మాణ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

## విడుదలకు సిద్ధంగా సీతారాం సిత్రాలు

లక్ష్మణ్, భ్రమరాంబిక, కిశోరి దాత్రక్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'సీతారాం సిత్రాలు'. డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకుడు. రైజింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ మూవీ కాన్సెప్ట్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పెళ్లి వీసీఆర్ క్యాసెట్స్ ఎడిటింగ్ నేపథ్యంలో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ ఇదని ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. ట్రైలర్ రిలీజ్ చేసిన మారుతి మాట్లాడుతూ 'కొత్త తరహా కాన్సెప్ట్ ఉన్న సినిమాలు ఎప్పుడూ ప్రేక్షకాదరణను పొందుతాయి. ఇందులో ఆ కొత్తదనం కనిపిస్తోంది. టైటిల్, ట్రైలర్ బాగున్నాయి. సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తయిన ఈ మూవీ త్వరలో విడుదల కానుంది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**